ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 10.10.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అమెరికా మధ్యవర్తిత్వంలో గాజా శాంతి ప్రణాళిక మొదటి దశ విజయవంతం కావడం పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.
2. దేశంలో ఎన్నో నిర్మాణాత్మక సంస్కరణలు జరుగుతున్నాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.
3. ప్రపంచవ్యాప్తంగా ఈరోజు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పాటిస్తున్నారు.
4. భారత్, వెస్టిండిస్ జట్ల మధ్య న్యూఢిల్లీలో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ లో భారత్ ఒక వికెట్ నష్టానికి 98 పరుగులు చేసింది.

------------------------

**PM – GAZA – US PREZ**

అమెరికా మధ్యవర్తిత్వంలో గాజా కోసం చేపట్టిన శాంతి ప్రణాళిక మొదటి దశ "విజయవంతం" కావడం పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. యుద్ధాలను ఆపడానికి ట్రంప్ చేసిన ప్రయత్నాలను మోదీ ప్రశంసించారు. ఈ సందర్భంగా ట్రంప్ తో జరిపిన వాణిజ్య చర్చలలో సాధించిన " పురోగతి"ని సమీక్షించామని మోదీ చెప్పారు. ప్రధానమంత్రి మోదీ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుతో కూడా ఫోన్‌లో సంభాషించారు. ముఖ్యంగా బందీల విడుదల, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సహాయం అందించడంపై ఒప్పందాన్ని స్వాగతించారు.

**NSD**

-------------------------

**REV. EVE. PM-UK**

భారతదేశ డిజిటల్ పర్యావరణ వ్యవస్థ ఆవిష్కరణ ప్రపంచ ప్రమాణాలను నిర్దేశిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిన్న ముంబైలో జరిగిన భౌగోళిక ఆర్థిక సాంకేతికత ఉత్సవం గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025ను ఉద్దేశించి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. సాంకేతికత ప్రజాస్వామ్యీకరణ కారణంగా సాంకేతిక సమ్మిళిత సమాజాలలో భారత్ ఒకటిగా మారిందని అన్నారు. ప్రతి నెలా UPI ద్వారా 25 లక్షల కోట్ల రూపాయల విలువైన 20 బిలియన్ లావాదేవీలు మనదేశంలో జరుగుతున్నాయని ప్రధానమంత్రి అన్నారు.

**S/B- PM Modi**

**NSD**

-------------------------

**INDIA-UK FTA**

భారత్, బ్రిటన్ ల మధ్య జరిగిన చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వికసిత్ భారత్ దృక్పథాన్ని పెంపొందిస్తుందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి అన్నారు. నిన్న ముంబైలో జరిగిన విలేకరుల సమావేశంలో మిస్రి మాట్లాడుతూ... భారత్ UK మధ్య జరిగిన FTA - వికసిత్ భారత్ దృక్పథాన్ని పెంపొందిస్తుందని అన్నారు. 125 మందితో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో కలిసి బ్రిటన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ చేసిన మొదటి అధికారిక పర్యటన గురించి మిస్రీ మాట్లాడుతూ... ప్రధాన మంత్రి మోదీ, బ్రిటన్ ప్రధాన మంత్రి స్టార్మర్ ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై విస్తృత చర్చలు జరిపారని తెలియజేశారు. CEO ఫోరం, గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో ఇరువురు నాయకులు పాల్గొన్నారు. UN భద్రతా మండలిలో శాశ్వత సభ్యునిగా స్థానం పొందడానికి భారత్, బ్రిటన్ నుండి మద్దతు పొందిందని మిస్రి తెలియజేశారు.

**NSD**

-------------------------

**DAY. RAJNATH - AUSTRALIA**

దేశంలో ముఖ్యంగా తయారీ రంగంలో ఎన్నో నిర్మాణాత్మక సంస్కరణలు జరుగుతున్నాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారత్ ఇప్పుడు నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని ఆయన పేర్కొన్నారు. సిడ్నీలో ఈరోజు జరిగిన భారత్-ఆస్ట్రేలియా రక్షణ పరిశ్రమ వ్యాపార రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తూ, విధానపరమైన జోక్యం, విధానాల సరళీకరణ ద్వారా రక్షణ ఉత్పత్తి వ్యవస్థను నిరంతరం సరళీకరించడం జరుగుతుందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో దేశ రక్షణ ఉత్పత్తి 18 శాతం పెరిగి, లక్ష 51 వేల కోట్ల రూపాయలకు చేరిందని మంత్రి అన్నారు. దేశ రక్షణ ఎగుమతులు కూడా 23 వేల 622 కోట్ల రూపాయలకు చేరుకున్నాయని, భారతీయ కంపెనీలు ప్రస్తుతం దాదాపు 100 దేశాలకు ఎగుమతి చేస్తున్నాయని అన్నారు. భారత్ బలమైన నౌకానిర్మాణ సామర్థ్యాలు కలిగి ఉందని, ప్రైవేట్ రంగ ఆవిష్కర్తలు, అంకుర పరిశ్రమలు పెరుగుతున్న నేపథ్యంలో వివిధ దేశాలతో విశ్వసనీయ భాగస్వామిగా ఉండటానికి సిద్ధంగా ఉందని మంత్రి అన్నారు. మేక్ ఇన్ ఇండియా, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌లు, డిజిటల్ పరివర్తన వంటి కార్యక్రమాలు ఆవిష్కరణలకు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాయని రక్షణ మంత్రి చెప్పారు.

**S/B TAJNADH SINGH**

**NSD**

-------------------------

**WORLD MENTAL HEALTH DAY**

ప్రపంచవ్యాప్తంగా ఈరోజు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పాటిస్తున్నారు. మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచడం, ప్రపంచవ్యాప్తంగా మానసిక ఆరోగ్య సంరక్షణకు మద్దతునివ్వడం ఈ రోజు ముఖ్య లక్ష్యం. ప్రజలు తమ భావోద్వేగ, మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ రోజు గుర్తు చేస్తుందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఈ రోజు మానసిక ఆరోగ్యం గురించి అవగాహన

పెంచడానికి, బహిరంగ సంభాషణలను ప్రోత్సహించడానికి కూడా అవకాశాన్ని ఇస్తుందని ఆయన అన్నారు.

**NSD**

**-------------------------**

**NEW RBI DEPUTY GOVERNOR**

భారత రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్‌గా శిరీష్ చంద్ర ముర్ము నిన్న బాధ్యతలు స్వీకరించారు. ఆయన మూడు సంవత్సరాల పాటు ఈ పదవీలో కొనసాగుతారు. ఇంతకుముందు ముర్ము రిజర్వ్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. డిప్యూటీ గవర్నర్‌గా ముర్ము కమ్యూనికేషన్ విభాగం, ప్రభుత్వ, బ్యాంక్ ఖాతాల విభాగం, నియంత్రణ, అమలు విభాగాలను పర్యవేక్షిస్తారు.

**NSD**

**-------------------------**

**BIHAR ELECTION**

బీహార్‌లో మొదటి దశ శాసన సభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనితో మొదటి దశ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. 243 మంది సభ్యుల బీహార్ అసెంబ్లీకి రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. మొదటి దశకు నవంబర్ 6న 121 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. నామినేషన్ దాఖలుకు ఈ నెల 17 తుది గడువు.

**NSD**

**-------------------------**

**AGRI MINISTER -PULSES MISSION**

ప్రధానమంత్రి ధన్-ధాన్య యోజన పప్పుధాన్యాలలో స్వావలంబన మిషన్ - దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమాలని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు న్యూఢిల్లీలోని పూసా క్యాంపస్ నుండి ప్రధానమంత్రి ధన్-ధాన్య యోజన, పప్పుధాన్యాలలో స్వావలంబన మిషన్‌ను ప్రారంభిస్తారు.

నిన్న న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ మంత్రి.... పీఎం ధన్-ధాన్య యోజన కింద, ప్రభుత్వం తక్కువ ఉత్పాదకత గల 100 జిల్లాలను గుర్తించి, ఉత్పాదకతను పెంచడానికి చర్యలను అమలు చేస్తుందని చెప్పారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాల ఉత్పాదకతను జాతీయ సగటుకు పెంచితే, మొత్తం జాతీయ ఉత్పత్తి, రైతుల ఆదాయాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

**S/B – SHIVARAJ CHOUHAN**

**NSD**

-------------------------

**BHARAT RICE CONFERENCE**

ఈ నెల 30, 31 తేదీలలో భారత్ ఇంటర్ నెషనల్ రైస్ కాన్ఫరెన్స్ 2025 న్యూఢిల్లీలో భారత్ మండపంలో జరుగుతుందని, ఇండియన్ రైస్ ఎక్స్ పోర్టర్స్ ఫెడరేషన్ (IREF) ప్రకటించింది. రెండు రోజుల ఈ సమావేశంలో దాదాపు 150 ఎగ్జిబిటర్ కంపెనీలు పాల్గొని, విస్తృత శ్రేణి ఆవిష్కరణలు, సాంకేతికతలు, ప్రీమియం బియ్యం రకాలను ప్రదర్శిస్తాయి. ఇది ప్రపంచ బియ్యం పరిశ్రమలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద సమావేశం. ఈ సమావేశంలో దాదాపు 80 దేశాల నుండి 1,000 కంటే ఎక్కువ విదేశీ కొనుగోలుదారులు, మన దేశం నుంచి 5,000 మంది రైతులు పాల్గొంటారు.

**NSD**

-------------------------

**PHILIPPINES**

ఫిలిప్పీన్స్‌లోని దావో ఓరియంటల్‌లో ఈ ఉదయం 7.5 తీవ్రతతో భూకంపం సంభవించిందని ఫిలిప్పీన్స్ న్యూస్ ఏజెన్సీ తెలియజేసింది. తీరప్రాంతాలకు ప్రమాదకరమైన సునామీ అలలు వచ్చే అవకాశం ఉందని, ఆ ప్రాంతాలను త్వరితిగతిన ఖాళీ చేయాలని అధికారులు సూచించారు. ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అదికారులు తెలిపారు. గత

వారం, ఫిలిప్పీన్స్‌లోని సెబు ప్రావిన్స్ లో 6.9 తీవ్రతతో భూకంపం సంభవించి 70 మందికి పైగా మరణించారు. అనేక మంది గాయపడ్డారు.

**NSD**

-------------------------

**CRICKET IND - WI**

న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్, వెస్టిండిస్ జట్ల జరుగుతున్న రెండవ టెస్ట్ మ్యాచ్ మొదటి రోజు తొలి ఇన్నింగ్స్ లో కడపటి వార్తలు అందే సమయానికి భారత్ ఒక వికెట్ నష్టానికి 98 పరుగులు చేసింది.

**NSD**

-------------------------

**IMD WEATHER**

అస్సాం, నాగాలాండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, త్రిపురలో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మాహే, ఒడిశా, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

**NSD**

-------------------------

**BHUPENDRA DP-I 10.10.2025**

**WORLD MENTAL HEALTH DAY**

World Mental Health Day is being observed across the globe today. The day aims to raise awareness about mental health issues and mobilize efforts in support of mental health care worldwide.

In a social media post, Health Minister JP Nadda said that the day reminds people to prioritize their emotional and mental well-being. He said,

this day also gives an opportunity to raise awareness and encourage open conversations about mental health. The Minister said, this year's theme, Access to Services - Mental Health in Catastrophes and Emergencies, highlights the need to ensure support systems are available during emergencies. Mr Nadda asked everyone to work together to build a society that promotes care, understanding and timely access to mental health services for all.

**DIPENDRA/1021**

**BHUPENDRA :: SUSHMA** **DP-I 10.10.25**

**NEW RBI DEPUTY GOVERNOR**

Shirish Chandra Murmu took charge as the Deputy Governor of Reserve Bank of India yesterday for a period of three years. Shri Murmu was Executive Director of the Reserve Bank before being elevated to the post of Deputy Governor. As Deputy Governor, Mr. Murmu will look after Department of Communication, Department of Government and Bank Accounts, Department of Regulation and Enforcement Department.

**BHAVANA GOKHALE/MUMBAI/MAIL/1101 HRS.**

The notification for the first phase of the Assembly elections in Bihar has been issued. With this the nomination process for the first phase of elections has begun. Election to the 243 member Bihar Assembly will be conducted in two phases. Polling for the first phase will be held on 121 seats on the 6th of November. The last date for filing of nomination is the 17th of this month.

**<><><>**

Prime Minister Narendra Modi has congratulated US President Donald Trump on the "success" of the first phase of a US-brokered peace plan for Gaza as he hailed the American leader for his efforts to end hostilities. Mr. Modi said this during a telephonic conversation with Mr. Trump yesterday. In a post on Social media, Mr. Modi said he and Mr. Trump also reviewed the "good progress" achieved in the trade negotiations. Prime Minister Modi also held a telephonic conversation with his Israeli counterpart Benjamin Netanyahu and congratulated him on the progress made under the Gaza peace plan. Mr. Modi welcomed the agreement on the release of hostages and enhanced humanitarian assistance to the people of Gaza.

<><><>

Foreign Secretary Vikram Misri has said that the landmark Free Trade Agreement between India and the UK will foster the vision India has of Viksit Bharat. In a special press briefing on UK Prime Minister's official visit to India, in Mumbai yesterday, Mజ

r. Misri said, the landmark FTA between India and the UK will foster the vision India has of Viksit Bharat. Speaking about the first official visit of UK PM Keir Starmer, accompanied by a high-power delegation of 125 people, Mr. Misri informed that PM Modi and PM Starmer had wide-ranging discussions on regional and global issues. Both the leaders interacted with VCs from universities in the UK, addressed the CEO Forum and the Global Fintech Fest 2025.

<><><>

An earthquake of magnitude 7.5 hit Davao Oriental in the Philippines this morning, Philippine News Agency reported. The quake was at a depth of 20 kilometers. The authorities have issued a tsunami threat, saying hazardous tsunami waves are possible for coasts and residents have been advised to evacuate higher grounds. No casualty has been reported so far. Last week, a 6.9 magnitude earthquake struck Cebu province in Philippines that killed over 70 people and left several injured.

<><><>

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Assam, Nagaland, Manipur, Meghalaya, Mizoram and Tripura today. Heavy rainfall is also predicted over Andhra Pradesh, Coastal Karnataka, Kerala, Mahe, Odisha, South Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal today as well. The weather agency also forecast thunderstorms accompanied by lightning over Gangetic West Bengal, Lakshadweep, and Telangana for the next two days.

<><><>

**BHUPENDRA DP-I 10.10.2025**

**DAY. RAJNATH - AUSTRALIA**

Defence Minister Rajnath Singh has said that the country is on a

transformative journey of structural reforms, particularly in manufacturing. He said, India is now the fourth-largest economy and the fastest-growing economy in the world. Addressing the India-Australia Defence Industry Business Round Table in Sydney today, Mr Singh said, the defence production ecosystem is being continuously liberalised through policy interventions and simplification of compliance mechanisms.

The Minister said that country's defence production touched one lakh 51 thousand crore rupees last financial year with 18 per cent increase from the previous year. The Minister said, the country's defence exports have also reached 23 thousand 622 crore rupees, and Indian companies are currently exporting to nearly 100 countries. He said, India, with its robust shipbuilding capabilities, diverse manufacturing base and a growing ecosystem of private sector innovators and start-ups, stands ready to be a trusted partner.

The Defence Minister underlined that initiatives such as Make in India, Production Linked Incentive schemes and digital transformation have created an enabling environment for innovation and investment. Mr Singh invited the Australian business community to invest, collaborate, and innovate with India. He said, India and Australia can develop cutting-edge technologies, build advanced platforms together.

**<><>DIPENDRA/1041**

**TRIPTI MP-I 10.10.2025**

**BHARAT RICE CONFERENCE**

The Indian Rice Exporters Federation (IREF) has announced that the upcoming Bharat International Rice Conference 2025 in New Delhi has been fully sold out. The two-day event will take place on 30th and 31st of October at Bharat Mandapam in the National Capital. The conference will bring together the entire rice value chain, featuring around 150 exhibitor companies that will showcase a wide range of innovations, technologies, and premium rice varieties. The Conference will also be the largest gathering ever held in the global rice industry, welcoming over 1,000 foreign buyers from more than 80 countries and around 5,000 farmers from across India. Exhibitors will present GI-tagged and premium non-basmati varieties, such as Kala Namak Rice, Kali Kasha, Govind Bhog, Indrayani Joha Rice, and Black Rice, which are renowned in their regional

origins but yet to gain extensive international exposure.

**CHIRAG/ANI/0827**